# విద్య అనే ఆయుధాన్ని అందిద్దాం..

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 17 ప్రభాతవార్త :** మనపిల్లలకు విద్య అనే ఆయుధాన్ని అందిద్దాం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ ఫంక్షన్ హాల్‌లో మిల్లి మహాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఆల్ ఇండియా మిల్లీ తాలిమి కాన్ఫరెన్స్‌కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఒక మహిళ విద్యావంతురాలు అయితే ఒక కుటుంబంలోని వారందరు కూడా విద్యావంతులుగా మారతారని అందుకే ఆడపిల్లలకు విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య అనేది ఆయుధం లాంటిదని, వారికి జీవితాంతం రక్షణగా ఉంటుందని ప్రపంచంలో ఎక్కడైనా మెరుగైన జీవనోపాధి పొందవచ్చని చెప్పారు. గతంలో మహబూబ్‌నగర్ జిల్లా వలసల తోటి, లేబర్ పనులు చేస్తూ జీవనం సాగించే వారని కానీ సమాజం మారింది, మనం కూడా మారాలని ఇప్పుడు పూర్తిగా మహబూబ్‌నగర్ రూపురేఖలు మార్చాల్సిన అవసరం ఉందని అందుకే మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈనెల 23న మహబూబ్‌నగర్ జిల్లాలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఐటిఐ) కళాశాలకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేత శంకుస్థాపన చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఐటిఐ కళాశాలలో నూతనంగా ఆరు గ్యారంటీ కోర్సులను ప్రారంభిస్తున్నామని, ఇక్కడ శిక్షణ పూర్తి చేసిన వారిని కంపెనీలు వరుసలో నిలబడి ఉద్యోగాలు ఇస్తారని ఆయన చెప్పారు. పయనీర్ పేరుతో రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా మన మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో 200ల మంది నిరుపేద విద్యార్థులకు మెడికల్, ఇంజనీరింగ్ ఎంట్రెన్స్‌లో నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ ఇప్పిస్తున్నామని ఎవరైనా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రభుత్వ ఇంజనీరింగ్ లేదా మెడికల్ కాలేజీలో ఉచితంగా సీట్లు పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్లిలల చదువు అన్నది సమాజం బాధ్యత, కుటుంబ సభ్యుల బాధ్యత అని స్పష్టం చేశారు. ఇలాంటి కాన్ఫరెన్స్ నిర్వహించడంతో ఎంతో ఆనందంగా ఉందని కాన్ఫరెన్స్ వల్ల మన మహబూబ్‌నగర్ విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మహ్మద్ జహీరొద్దిన్, తఫిసీర్, రియాజ్, సమీర్ అహ్మద్, సిద్ధిఖీ, ఎక్బాల్, షాహీన్, ఎడ్యుకేషనల్ గ్రూప్ అధినేత అబ్దుల్ ఖదీర్, కరీం, అబ్దుల్ ఖాదర్, తఖి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్,అక్టోబరు17 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. గురువారం సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సిఎఫ్ఐ) ఆదేశాల మేరకు గత నెల 14,15 తేదీలలో నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో దక్షిణ భారత దేశ స్థాయి (సౌత్‌జోన్)కేలో ఇండియా ఉమెన్స్ రోడ్ స్పీడ్ పది కిలోమీటర్ల సైకిల్ పోటీలలో నారాయణపేట జిల్లా నుండి 22 మంది బాలికలు పాల్గొని, ప్రశంసా పత్రాలు మెడల్స్ పొందిన బాలికలను అలాగే మెదక్ జిల్లా రామాయణం పేటలో జరిగిన మౌంటెన్ సైకిల్ రేస్‌లో పాల్గొన్న విద్యార్థులను ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. క్రీడల్లో బాగా రాణిస్తే రెండుశాతం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని, రాబోయే జాతీయస్థాయి క్రీడల్లో బాగా రాణించాలని, క్రీడల వల్ల బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సి. అమ్రేష్, స్వరూప, పుష్పలత, దామోదర్, మధు, సైక్లింగ్ పోటీలలో పాల్గొన్న బాలికలు బి. అనిత, సి.అక్షయ, గాయత్రి, వి.లావణ్య, బి.పల్లవి, జైత్ర, ఎం.సృజన, పి.శ్రావణి, ఎం.శైలజ, ఆర్.అశ్విని, శోభ, కృతి, శ్రావణి, అక్షర, హారిక, మల్లేశ్వరి, సింధు, ఎం. పల్లవి, త్రివేణి, శిరీష, జయలలితతో పాటు తదితరులు ఉన్నారు.


విద్యార్థులను అభినందించిన ఎస్పీ

## రోడ్డు విస్తరణకు సంబంధించి

# భూసేకరణపై చర్యలు తీసుకోవాలి..

**వనపర్తి , అక్టోబర్ 17 ప్రభాతవార్త :** రోడ్లు భావనాల శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్‌లో రోడ్లు భావనల శాఖ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్ తో పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. మదనాపూర్ వంతెన పనులు త్వరగా పూర్తిచేయాలని ఆర్అండ్‌బి ఇంజనీరును ఆదేశించారు. అదేవిధంగా కే.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో వసతి గృహాల ఏర్పాటుకు సంబంధించిన మరమ్మత్తు పనులు త్వరగా పూర్తిచేసి ఇవ్వాలని సూచించారు.వనపర్తి బైపాస్ రోడ్డు గురించి సమీక్షిస్తూ మొత్తం 8 కిలోమీటర్ల బైపాస్ రోడ్డుకు భూసేకరణ పై గూగుల్ ఎర్త్ ద్వారా పరిశీలించారు. ప్రభుత్వ స్థలం,అటవీశాఖ భూమిపోను మిగిలిన 19 ఎకరాల స్థలం భూసేకరణ చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. వనపర్తి పట్టణంలో రోడ్డు విస్తరణ, ఘణపూర్ రోడ్డు, పెబ్బేరు రోడ్డు,పాన్‌గల్ రోడ్డు విస్తరణపై సమీక్ష నిర్వహించారు. ఘణపూర్ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పై ఉన్న దర్గా, దేవాలయం తొలగించి విస్తరణ పనులు పూర్తి చేయాలని సూచించారు. బిజినేపల్లి రోడ్డు విస్తరణలో భాగంగా మిగిలిపోయిన కొంత రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.పాన్‌గల్ రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణ పైచర్యలు తీసుకోవాలని,ఆక్రమణలు చేసిన వారికి నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వనపర్తి, పెబ్బేరు రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్ల భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్యనాయక్, డిఈ సీతారామ స్వామి,మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తహశీల్దార్ కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.


రోడ్ల భవనాల శాఖ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## ధాన్యాన్ని దళారులకు

# అమ్మి మోసపోవద్దు:ఎమ్మెల్యే

**చిన్నచింతకుంట,అక్టోబరు 17 ప్రభాతవార్త :** రైతులు తమ వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఉమ్మడి మండల పరిధిలోని అప్పంపల్లిలోని సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో పడతాయని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గతంలో పంటను కళ్లల్లో పెట్టుకుని కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూసే వారని, తమ ప్రభుత్వం 15 రోజులు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఇది రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధని అన్నారు. ధాన్యం తూకాల్లో మోసాలకు తావు లేదని స్పష్టం చేశారు. తాలు, తరుగు పేరిట ఎలాంటి కటింగ్‌లు ఉండవని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రతిష్టాత్మకంగా ఈ సీజన్ నుండి సన్నరకం ధాన్యంపై రూ. 500ల బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రేడ్ ఎ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2320 మద్దతు ధర, సాధారణ రకానికి రూ.2300గా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని - మిగతా4లో..


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం

**నారాయణపేట టౌన్,అక్టోబరు 17 ప్రభాతవార్త :** ఆదికవి వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్,ఆర్ఎస్సై శివశంకర్, డిపిఓ సూపరింటెండెంట్ శం కర్‌లాల్, ఆర్మ్డు రిజర్వు పోలీసులు, డిపిఓ, డిసిఆర్‌బి, ఎస్‌బి, ఐటి కోర్ స్టాఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వాల్మీకి జయంతి వేడుకల్లో ఎస్పీ


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం..

- నిర్లక్ష్యం వహిస్తే విమర్శలు తప్పవు
- జాతరలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి
- భక్తులు అవస్థలు పడితే అధికారుల విఫలం
- ఎమ్మెల్యే జిఎంఆర్, కలెక్టర్ విజయేంద్రిబోయి వెల్లడి

**చిన్నచింతకుంట,అక్టోబరు 17 ప్రభాతవార్త :** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో శ్రీ కురుమూర్తిస్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అధికారులను కోరారు. అక్టోబర్ 31 నుండి నవంబర్ 17 వరకు నిర్వహించనున్న కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారం మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయ ఆవరణలో కొన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్క, సారలమ్మ జాతర తర్వాత జరిగే పెద్ద గ్రామీణ జాతర ముఖ్యంగా ఉద్దాలం రోజున పెద్ద సంఖ్యలో సుమారుగా 3 లక్షల మంది వచ్చే అవకాశం ఉందని అందుకు అధికారులు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. రోడ్లు, ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్ రహదారుల మరమ్మతులు చేయాలన్నారు. ముఖ్యంగా జాతరలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కోనేరులో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి భక్తులకు ఆరోగ్య సమస్యలు రాకుండా చూడాలన్నారు.

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై ఈనెల 5న జిల్లాస్థాయి సమావేశం నిర్వహించడం జరిగిందని, బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను వివిధ కమిటీల ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఆయా కమిటీలు వారికి కేటాయించిన విధులను తుచ తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు పనిచేసే విధంగా షిఫ్ట్ పద్ధతిలో సిబ్బందిని నియమించాలని ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే తక్షణమే కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని ఆదేశించారు. ఉత్సవాలు నిర్వహించినన్ని రోజులు తాగునీరు, 24 గంటల విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే బ్రహ్మోత్సవాలలో ప్రజల ఆరోగ్యం కోసం ప్రథమ చికిత్సతో పాటు,అ oబులెన్స్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక బృందాలను నియమించాలని తెలిపారు. ఆహార పదార్థాలు కల్తీ జరగకుండా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు నిర్వహించాలని అన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

ఎస్పీ జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున ఎటువంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళల భద్రత కోసం షీటీమ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు,గతంలో జరిగిన పొరపాట్లు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. తొలుత ఆలయ కురుమూర్తి వెంకటేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి దర్శించుకున్నారు ఆలయ పూజారులు ఆలయ సంప్రదాయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో కోనేరు వద్ద జాతర ఏర్పాట్లు పరిశీలించారు. సమావేశంలో స్థానికసంస్థ అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఆలయ ఛైర్మన్ గోవర్ధన్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. పద్మ, ఆర్టీసి ఆర్ఎం శ్రీదేవి, డిపిఓ పార్థసారథి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరెందర్‌రెడ్డి, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మదనేశ్వర్‌రెడ్డి, చిన్నచింతకుంట మండల స్పెషల్ ఆఫీసర్ డివైఎస్ఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ మహబూబ్‌నగర్, వనపర్తి ఎస్ఈలు జగన్‌మోహన్, వెంకటరమణ, ఈఈ పుల్లారెడ్డిలు తదితరులు వారి శాఖల ద్వారా చేపట్టనున్న కార్యక్రమాలపై వారి కార్యాచరణ ప్రణాళికను వివరించారు. సమావేశానికి ఆర్డీఓ నవీన్ పాల్గొన్నారు.


బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

# పంచాయతీ రోడ్లకు మహర్దశ

- అమలుకు నోచుకుంటున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి హామీలు
- 7 రోడ్ల నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు

**జడ్చర్ల,అక్టోబరు 17 ప్రభాతవార్త :** పంచాయతీ రోడ్లకు మహర్దశ పట్టనున్నది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తన పాదయాత్రలో భాగంగా ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలుకు నోచుకుంటున్నాయి. ఇందులో భాగంగా జడ్చర్ల నియోజకవర్గంలోని పంచాయతీరాజ్ శాఖకు చెందిన ఏడు రోడ్లను బిటి రోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వం రూ.15కోట్లు మంజూరు చేసినట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం మట్టి, కంకర రోడ్లుగా ఉన్న రోడ్లను ఈ నిధులతో తారు రోడ్లుగా మార్చనున్నామని చెప్పారు. ఈ విషయంగా గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కొత్తగా బిటి రోడ్డు నిర్మాణాలు మంజూరైన రోడ్ల వివరాలను ఎమ్మెల్యే వివరించారు. నిధులు మంజూరైన ఈ 7 రోడ్లలో రెండు రోడ్లు బాలానగర్ మండలంలో ఉండగా మిగిలిన రోడ్లు నియోజకవర్గంలోని ఇతర మండలాల్లో ఉన్నాయని చెప్పారు. నవాబ్‌పేట మండల పరిధిలో కొల్లూరు ఆర్అండ్‌బి రోడ్డు నుంచి మండల శివవార్లలోని దీపల్లి వరకు ఉన్న 5 కి.మీ. రోడ్డు నిర్మాణానికి రూ. 4.15 కోట్లు మంజూరు కాగా, బాలానగర్ మండల పరిధిలోని మోతిఘనపూర్ నుంచి రాయికల్ వరకు ఉన్న 3 కి.మీ. రోడ్డు నిర్మాణానికి రూ.2.40 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. గంగాధరపల్లి నుంచి రామేశ్వరం దేవాలయం వరకూ ఉన్న 2 కి.మీ. రోడ్డు నిర్మాణానికి రూ. 1.55 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. జడ్చర్ల మండలంలోని కిష్టారం నుంచి అంబట్‌పూర్ వెళ్లే 2 కి.మీ. రోడ్డుకు రూ.1.55 కోట్లు మంజూరు కాగా రాజాపూర్ మండలంలోని మైసమ్మకుంట నుంచి కేశ్యానాయక్ తండాకు వెళ్లే 1.20 కి.మీ. రోడ్డుకు రూ.90లక్షలు మంజూరయ్యాయని చెప్పారు.ఉర్కొండ మండలంలోని రాచానపల్లి నుంచి మాదారం వెళ్లే 3 కి.మీ. రోడ్డుకు రూ. 2 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే గతంలో తాను ప్రజాహిత పాదయాత్ర చేసిన సమయంలో మిడ్జిల్ మండలంలోని పింగందొడ్డి లక్యానాయక్ తండా రోడ్డు అత్యంత దారుణంగా ఉండడంతో పాదయాత్ర కూడా చేయలేక ఇబ్బంది పడ్డానని, ఆ తరుణంలోనే తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చానని గుర్తు చేశారు. తాను ఇచ్చిన మాట ప్రకారంగానే సింగందొడ్డి నుంచి లక్యాతండా మీదుగా నాయకుని తండా వరకూ ఉన్న 3 కి.మీ. రోడ్డు నిర్మాణానికి రూ. 2.45 కోట్లు మంజూరు చేయించానని అనిరుధ్‌రెడ్డి వివరించారు. కాగా ఈ రూ. 15 కోట్ల నిధులతో నియోజకవర్గంలో 19. 20 కి.మీ. రోడ్లు బాగుపడనున్నాయని పేర్కొన్నారు.


నిధులు మంజూరైన మోతిఘనపూర్ రాయిల్ రోడ్డు

## బాల్య వివాహాలకు ప్రొత్సహిస్తే

# కఠిన చర్యలు తీసుకుంటాం

- బడి పిల్లలను బాల కార్మికులుగా మారుస్తే కేసులు
- నమోదు చేస్తాం : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి , అక్టోబర్ 17 ప్రభాతవార్త :** బాల్య వివాహాలను ప్రొత్సహించడం,బాలలను పనిలో పెట్టుకుని కార్మికులుగా మార్చడం వంటి చర్యలకు పాల్పడేవారిపై తప్పనిసరిగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ కలిసి జిల్లా బాలల సంరక్షణ శాఖ, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలకు సంబంధించిన సంఘటనలు చోటుచేసుకోవడానికి వీల్లేదని ఆదేశించారు. బబాల్య వివాహాలకు బాధ్యులై ప్రతి ఒక్కరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సూచించారు. గత రెండేళ్లలో బాల్య వివాహాలకు సంబంధించిన జాబితా తీసి విచారించి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని చెప్పారు. బాల్య వివాహాల నియంత్రణకు గ్రామ స్థాయిలో గ్రామీణ స్థాయి బాలల సంరక్షణ కమిటీ (వీసీపీసీ), మండల బాలల పరిరక్షణ కమిటీ (ఎంసిపిసి) ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి వవారం ప్రత్యేకధికారులు, కార్యదర్శులతో అంగన్వాడీలు వీసీపీసీ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. అన్ని మతాలకు సంబంధించి వివాహాలు జరిపించే పెద్దలను కూడా ఈ సమావేశాలకు ఆహ్వానించాలని చెప్పారు. బాల్య వివాహాలకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని సమావేశాల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. అక్టోబర్ చివరి వారంలో చైల్డ్ మ్యారేజ్ ప్రెవెన్షన్ వీక్ సందర్భంగా అగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బాలల సంరక్షణకు 24 గంటలు హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ 1098 అందుబాటులో ఉంటుందని దీనిపై ప్రజల్లో అవగాహణ కల్పించాలన్నారు. 18ఏళ్ళ లోపు పిల్లలను పని లో పెట్టుకోవడం నేరమని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపైనా కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**దత్తత మాసంగా నవంబర్..**

నవంబర్ మాసాన్ని అడాప్షన్ నెలగా ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎవరైనా పిల్లల్ని దత్తత తీసుకోవడానికి ఇష్టపడుతున్నట్లయితే జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి సురేంద్ 9966493474 ను సంప్రదించాలని తెలిపారు. కారా (సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ) వెబ్‌సైటు ప్రక్రియ ద్వారా కూడా పల్లల్ని దత్తత తీసుకోవచని చెప్పారు. ప్రభుత్వం నుంచి దత్తత తీసుకోవడం ద్వారా తల్లిదండ్రులకు పిల్లలకు ప్రభుత్వపరంగా న్యాయం భద్రత లభిస్తాయని చెప్పారు. బయట వ్యక్తుల నుంచి దత్తత తీసుకోవడం నేరమని, అందుకుగాను లక్ష రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని చెప్పారు. సమావేశంలో జిల్లా సంక్షేమధికారి లక్ష్మమ్మ,డీసీపీఓ రాంబాబు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి (డీసీపీయూ)సురేందర్,ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్,సఖి కేంద్ర సీఏ కవిత,తదితరులు పాల్గొన్నారు.


జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

## వాల్మీకికి నివాళులర్పించిన

# జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే


వాల్మీకికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే

**గద్వాల ,అక్టోబర్ 17 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జిల్లా బిసి సంక్షేమ అధికారి రమేశ్ బాబు, వాల్మీకి సంఘం నాయకులు గట్టు తిమ్మప్ప, ఆంజనేయులు, కౌన్సిలర్ మురళి, రాజు, మధుసూదన్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రాంత బిడ్డ హయాంలోనే

# కల్వకుర్తి అభివృద్ధి

- ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే నా ధ్యేయం...
- 150 కోట్ల నిధులను మంజూరు చేయించా....
- 189 కోట్లతో ఆర్ఆండ్‌బీ రోడ్లు మంజూరు...
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** ఈ ప్రాంత బిడ్డ సీఎం రేవంత్‌రెడ్డి హయంలో కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నారని, విద్యా, వైద్యం ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనలో కల్వకుర్తి ప్రాంతానికి సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తారని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో ఎలాంటి పురోగతి లేదని, అందుకే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరానని ఎమ్మెల్యే తెలిపారు. అప్పట్లోనే నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్సీ హోదాలో ఉండి రూ.150కోట్లు మంజూరు చేయించానని గుర్తు చేశారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే నా ధ్యేయమన్నారు. గతంలో 2014లో 50కి పైగా రోడ్లను మంజూరు చేయించానని, అభివృద్ధి అంటే రోడ్లక్కటే కాదని, రైతులకు నాణ్యమైన విద్యుత్, సాగు, తాగునీరు అందించడమే తన లక్ష్యమన్నారు. కల్వకుర్తిలో విద్యా సంస్థలు - మిగతా4లో..

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**కొత్తకోట అక్టోబర్ 17 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణ కేంద్రం ఆయా గ్రామాలలో బుధవారం వాల్మీకి సంఘం సభ్యులు వాల్మీకి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వాల్మీకి మండల అధ్యక్షులు మేస్త్రి శాంతన్న మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణం రచించిన అందరికి ఆదర్శప్రాయుడు అయ్యాడని అన్నారు. భక్తి సన్మార్గంలో నడిచిన వారు వాల్మీకి మహర్షులు అవుతారని వారి సేవలు కొనియాడారు. వాల్మీకి మహర్షి చాలా గొప్పవారని ఆయనను అందరం భక్తి మార్గంలో చూస్తూ అయిన మార్గంలో నడవాలని అన్నారు. వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనియమని ఆయన చూపిన మార్గంలో ముందుకు పయనించి సామాజిక రుగ్మతలను తొలగించి అపమానతలు లేని సమాజాన్ని భక్తి ప్రత్తుల సమాజాన్ని అందించినపుడే వాల్మీకి ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రాయుడు, మేస్త్రి రాములు, పాలెం శ్రీనివాసులు, దుప్పటి శివ,పాలెం సహదేవ నాయుడు, కావాలి రాములు, శ్రీనివాసులు, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో వాల్మీకి మహర్షి జయంతి జరుపుకుంటున్న వాల్మీకి సోదరులు

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ..

**భూత్పూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ రెండోవార్డు నర్సింగాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు అనుప లక్ష్మినారాయణ తండ్రి అనుప కృష్ణయ్య రెండ్రోజుల క్రితం మృతి చెందగా, విషయం తెల్సుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం నర్సింగాపూర్‌కు వెళ్లి మృతిచెందిన అనుప కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .మృతుని కుటుంబ సభ్యుల్ని మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శించారు. ఆల వెంట భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు మనెమోని సత్యనారాయణ, సత్తూర్ నారాయణగౌడ్, టి మురళిధర్‌గౌడ్ మేకల సత్యనారాయణ, రాచూరి చంద్రమౌళి, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మొహ్మద్ సాధిక్, సత్తూర్ అశోక్‌గౌడ్, గడ్డం ప్రేమ్, గడ్డంరాములు, గోపాల్ నాయక్, కె బాల్‌రాజ్, ఆగిరి సత్యం, వడ్ల బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## వ్యవసాయ అధికారిణి సన్మానించిన రాచాల

**కొత్తకోట అక్టోబర్ 17 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం వడ్డెవాట గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ మండ్ల తిరుపతయ్య, సరిత దంపతుల కుమార్తె మాధురి ఇటీవలే మండల వ్యవసాయ అధికారిణిగా ఉద్యోగం సాధించి వ్యవసాయ శాఖ వనపర్తి జిల్లా కార్యాలయంలో ఏఓ (టెక్నికల్)గా ఉద్యోగ భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగేంధర్ గౌడ్ ఆమెను గ్రామంలోని వారి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం రాచాల మాట్లాడుతూ అతి చిన్న వయసులో గెజిటెడ్ ర్యాంకు ఉద్యోగం సాధించి జన్మించిన గ్రామానికి పేరు ప్రతిష్టలె తెచ్చినటువంటి మాధురిని చూసి యువత స్ఫూర్తి పొందాలన్నారు. ఉద్యోగ నిర్వహణలో రైతులకు నిస్వార్థంగా సేవలందించి, వారి అభివృద్ధికై కృషిచేయాలని ఆమెకు సూచించారు. 10ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగనోటిఫికేషన్లు వేయకుండా నిరుద్యోగులని నిరాశపరిచారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే ఎన్నో నోటిఫికేషన్లు వేల మంది నిరుద్యోగులకు న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని, నిరుద్యోగలు పక్షాన రాష్ట్రప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో మాధురితల్లి సరిత, నాయకులు గుంటిపల్లి బాలరాం, లక్ష్మణ్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.



మాధురిని సన్మానించిన రాచాల

## బాధితులకు ఫోన్లను అందజేసిన పెబ్బేర్ పోలీసులు

**పెబ్బేరు అక్టోబర్ 17 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల పరిధిలోని నలుగురు వ్యక్తులు వారు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను పెబ్బేరు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి సీఈఐఆర్ పోర్టల్ లో అప్లికేషన్ చేసి దొరికిన ఫోన్లను తిరిగి వారి యజమానులకు అప్పగించడం జరిగింది. దేవేందర్ పాత పల్లి గ్రామం, వెంకటయ్య ఎస్సీ కాలనీ పెబ్బేర్, ఆంజనేయులు చెలిమిళ్ళ, దస్తగిరి దోమలపల్లి గ్రామం వీరికి హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బాధితులకు సెల్ ఫోన్లు అందజేయడం జరిగింది. తెల్లాలు పగలు నిద్ర లేకుండా వారి డ్యూటీ ని చేస్తూ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు మళ్లీ తిరిగి ఇవ్వడం అనేది చాలా అరుదు అని అది పెబ్బేర్ పోలీస్ స్టేషన్ లో చాలా ఎక్కువగా రికవరీ అవుతున్నాయని బాధితులు పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.




బాధితులకు సెల్ ఫోన్లు అందజేస్తున్న పెబ్బేర్ ఎస్సై

## కనీస వేతన సమగ్ర చట్టం అమలు చేయాలి

**అమరచింత అక్టోబర్17 ప్రభాతవార్త:** దేశంలో వివిధరంగాలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కనీస వేతన సమగ్రచట్టం అమలు చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు హనుమంతు, డిమాండ్ చేశారు. గురువారం అమరచింత మార్క్స్ భవనంలో ఏర్పాటు చేసిన కార్మిక సన్నహక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో వివిధరంగాలలో 45 కోట్ల కార్మికులు పనిచేస్తున్న కేవలం 6కోట్ల కార్మికులకు మాత్రమే సంఘటిత రంగంలో పనిచేస్తున్నారని ఇంకా 39 కోట్ల కార్మికులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారని వారికి కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఏళ్లుగా ఉద్యమాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన ఐఎఫ్‌టియు సంఘం ఆదర్శంగా నిలిచిందని కార్మిక సంఘం బలోపేతం కోసం ఐఎఫ్‌టియు కార్మిక సంఘాన్ని ఈ నెల 20న హైదరాబాదులో ని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టియుసిఐలో విలీనసభ ఏర్పాటుచేశామని ఈసభకు కార్మికులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ప్రసాద్ తో పాటు నాయకులు కార్మికులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు హనుమంతు

## క్రీడల్లోనూ నైపుణ్యత పెంపొందించుకోవాలి

**వనపర్తి టౌన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థికి ఉన్నత చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యత ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే రాష్ట్ర జాతీయ స్థాయిలోను మంచి గుర్తింపు ఉంటుందని విద్యతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉన్నత చదువులు అభ్యసించి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా క్రీడా శాఖ అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి

# మట్టిలో మాణిక్యాలు.. గద్వాల ఆణిముత్యాలు..

### ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** ఇటీవల వెనుకబడిన ఎంబిబిఎస్ ఫలితాలలో గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండలం చెందిన ఆరు మంది విద్యార్థిని విద్యార్థులకు వివిధ జిల్లాలోని మెడికల్ కళాశాలలో సీట్లు సాధించిన జె.ఝాన్సీరాణి కూతురు విజయ్ కుమూర్, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, సిద్దిపేట జి.సాయి, స్ఫూర్తి, గవర్నమెంటు మెడికల్ కాలేజ్, భద్రాద్రి కొత్తగూడెం కళాశాలలో ఎండీ సోహెల్ గాంధీ మెడికల్ కాలేజ్ హైదరాబాద్‌లో కుర్వకుమూర్, గవర్నమెంటు మెడికల్ కాలేజ్, భద్రాద్రి కొత్తగూడెం కళాశాలలో, సానియా బిజ్జ, గవర్నమెంటు మెడికల్ కాలేజ్, గద్వాల ఎన్.అక్షయ, గవర్నమెంటు మెడికల్ కాలేజీ, కరీంనగర్, ఎంబిబిఎస్‌లో సీటును సాధించిన విద్యార్థులకు హార్దిక శాభాకాంక్షలు తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం, కానుకను ఇచ్చి ఘనంగా సత్కరించారు. గద్వాల నియోజకవర్గం గట్టు మండలాన్ని గతంలో అక్షరాస్యతలో వెనుకబడి ప్రాంతంగా పిలవబడే గట్టు మండలం, నేటి విద్యార్థుల అక్షరాలతో విద్యారంగంలో ముందడుగు వేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా విద్యార్థులు పట్టుదలతో, శ్రమతో చదువుకుని విద్యారంగంలో , ఇంజనీరింగ్‌లో, వైద్యరంగంలో, ఎంబిబిఎస్‌లో సీటు సాధించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు, భవిష్యత్తులో మంచిగా చదువుకుని మీ తల్లిదండ్రులకు, మీ ఉపాధ్యాయులకు, మీ గ్రామానికి, గద్వాల నియోజకవర్గానికి మంచిపేరు, ప్రతిష్టలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. అదే విధంగా వైద్యరంగంలో మెరుగైన శిక్షణ పొంది గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకుని గద్వాల నియోజకవర్గంలో గట్టు మండలంలో మరి కొంతమంది విద్యార్థులు వైద్యరంగంలో పాటు వివిధ రంగాలలో కూడా రాణించాలన్నారు. ప్రతి ఒక్కరు మంచిగా చదువుకున్నప్పుడే మీరు నిర్ణయించుకున్న భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకుని లక్ష్యం నెరవేరుతుందని ఆకాంక్షించారు. ఆల్‌దిబెస్ట్ ఫర్ బ్రైట్ ఫీచర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణరెడ్డి, రమేశ్ నాయుడు, కౌన్సిలర్ మురళి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జడ్పిటిసి రాజశేఖర్, నాయకులు ఆంజనేయులు, హనుమంతురెడ్డి, గోపి, మధుసూదన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ సీట్లు పొందిన గద్వాల విద్యార్థిని , విద్యార్థులకు సన్మానం చేసిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

# మిల్లర్ల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాము

**ఈ ఖరీఫ్ సీజల్లో ప్యాడి తీసుకోవద్దు**

**రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తే ప్యాడి తీసుకుంటాం**

**రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గణపతి రెడ్డి**

**కొత్తకోటలో ఉమ్మడి జిల్లాల ఆత్మీయ సమ్మేళనం**

**కొత్తకోట అక్టోబర్ 17 ప్రభాతవార్త :** ఈ ఖరీఫ్ 2024-25 సీజన్లో ప్రభుత్వం నుండి ఎటువంటి ప్యాడి తీసుకోవద్దని దాని వల్ల మనకు నష్టమే తప్ప లాభదాయకం ఎమ్ లేదని రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గణపతి రెడ్డి అన్నారు. గురువారం కొత్తకోట పట్టణ కేంద్రంలోని శ్రీ సాయి బంకెట్ హాల్లో వనపర్తి, జోగులాంబ గద్వాల్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణ పేట్ జిల్లాల రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం రాష్ట్ర సెక్రటరీ విశ్వనాథం వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల మిల్లర్ల యజమానులు పలు విషయాలు సభ దృష్టికి తెచ్చారు. ఈ సీజన్లో ప్రభుత్వం నుండి విషయాలు సభ దృష్టికి తెచ్చారు. ఈ సీజన్లో ప్రభుత్వం నుండి వడ్లు తీసుకోవద్దని, అలాగే ధాన్యం నిల్వ చేయడానికి గోదాంలు కేటాయించడం లేదని విన్నవించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గణపతి రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని ఏండ్లుగా రైస్ మిల్లర్ల యజమానుల సమస్యలు సమస్యగానే మిగిలిపోతుందని అన్నారు. మిల్లర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. మిల్లర్లకు విల్లింగ్ ఛార్జి 150 రూపాయలు ఇవ్వాలని, అలాగే ధాన్యం నిల్వకోసం గోదాం లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే డిఫల్టర్ గా ఉన్న రైస్ మిల్లర్ల సమస్యలు కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కొలతల విషయంలో కూడా సరైన తూకం రావడం లేదని చెప్పారు. ప్రభుత్వానికి బియ్యం సమయానికి ఇస్తున్నాం కానీ మాకు ఏ మాత్రం లాభం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఇంతగా సహకరిస్తున్న మిల్లర్ల యజమానులకు ప్రభుత్వం నుండి ఎటువంటి గౌరవం దక్కడం లేదని అన్నారు. ప్యాడి తీసుకుంటున్నాం తిరిగి ఇచ్చేస్తున్నాం కానీ దాని వెనక ఎంత వస్తుంది ఎంత పోతుంది అనే లెక్కలే లేకుండా పోయాయాని దీని వల్ల నష్టం తప్ప లాభం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, విరేష్, శ్రీనివాస్, సత్యం, కృష్ణయ్య, రవీందర్ రెడ్డి, రమేష్ శెట్టి, వెంకట్ నారాయణ, ప్రసాద్, హర్ష, వెంకట్ రెడ్డి, ఆశోక్, చంద్రశేఖర, కృష్ణయ్య, మూర్తి, రామలింగేశ్వర్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు గణపతి రెడ్డి

### ప్రపంచానికే రామాయణం పరిచయం చేసిన

# మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి..

**అమరచింత అక్టోబర్ 17 ప్రభాతవార్త :** వాల్మీకి మహర్షి రచించిన రామాయణం ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిందని అలాంటి రామాయణం రచించిన వాల్మీకి మహర్షి గొప్ప మహోన్నత వ్యక్తి అని అమరచింత వాల్మీకి సంఘం అధ్యక్షులు హర్ష వెంకటేష్, వాల్మీకి సంఘం కార్యదర్శి, ఎం ఆంజనేయులు అన్నారు. గరువారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని వాల్మీకి దేవాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతి రోజున ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని అలాగే వాల్మీకి జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని వెనుకబడిన బోయ వాల్మీకులను ప్రభుత్వం వెంటనే ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే అమరచింత పట్టణానికి చెందిన వాల్మీకి దేవర్ల నాగేశ్వరి, శృతి ఇద్దరు ఎంబిబిఎస్ మెడికల్ సీట్లు సాధించిన సందర్భంగా వాల్మీకి దేవాలయం దగ్గర వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వారిని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని కృష్ణంపల్లి, పామిరెడ్డిపల్లి గ్రామాలలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవర్ల సురేష్ ,మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాసులు, కడియాల యాదగిరి, తనగలి రాజు ,నారాయణ ,హమాలి రవి ,భీమన్న ,అశోక్ ,వీరితో పాటు కృష్ణపల్లి వాల్మీకి సంఘం నాయకులు కురుమన్న, బి శ్రీనివాసులు ,ముకుంద ,రాజు ,సుధాకర్ ,కావలి లక్ష్మన్న ,మేస్త్రి అంజన్న ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ సీటు సాధించిన విద్యార్థినిలకు సన్మానం



అమరచింతలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

# పాండురంగ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**ఆత్మకూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో బుధవారం నుండి కొనసాగుతున్న పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రోజు మఖ్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాండురంగ స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకొని శాంతి సమాజాని కోసం ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా మూలమల్ల గ్రామంలో పాండురంగ స్వామి దేవాలయ నిర్వాహకులు అభివృద్ధి కొనసాగిస్తూ బ్రహ్మోత్సవాలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాండురంగ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ జోషి ఎమ్మెల్యే కు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాలువాత్ ప్రత్యేకంగా సన్మానించారు. బ్రహ్మోత్సవాలు గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు కలిసి నిర్విఘ్నంగా కొనసాగించడం పట్ల మాజీ ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలోని వాల్మీకి మహర్షి దేవాలయానికి చేరుకొని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచానికి రామాయణాన్ని పరిచయం చేసి వాల్మీకి మహర్షి మహాపురుషుడుగా మారాడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, గ్రామ నాయకులు వేణుగోపాల్ రెడ్డి ,భీమన్న మండల కో ఆప్షన్ సభ్యులు మహబూబ్‌పాషా మున్సిపల్ కౌన్సిలర్లు రామకృష్ణ, శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పాండురంగ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి అందజేసిన ప్రణాళిక సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డి

**పెబ్బేరు అక్టోబర్ 17 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల పెంచికల పాడు గ్రామానికి చెందిన కె ఎన్, రజిన బాబు బాధపడుతున్న సంగతి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ సంబంధించిన చికిత్స కోసం బాధిత కుటుంబానికి గురువారం హైదరాబాదులో 500000/- రూ ఐదు లక్షల రూ ఎల్‌ఓసి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ , టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, పెంచికలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు చెక్కు అందజేసిన జిల్లెల చిన్నారెడ్డి

## వాల్మీకి మహర్షికి ఘన నివాళి



నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 17 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాకి ముఖ్య అతిథిగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి ఇందిర, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నకల్ కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎర్రనరసింహ, కోశాధికారి కె.సంతోష్‌కుమార్, సభ్యులు యాదయ్య, రమేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

## పేద ముస్లిం యువతి వివాహానికి ఆర్థిక సహాయం..



ఆర్థిక సహాయం అందిస్తున్న టి మురళిధర్‌గౌడ్

**భూత్పూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణానికి చెందిన ఎండి హుస్సేన్ కూతురు వివాహానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టిమురళిధర్‌గౌడ్ గురువారం రు.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మనెమోని సత్యనారాయణ, మొహ్మద్ సాధిక్, గడ్డం ప్రేమ్‌కుమార్, పులగుర్ల మల్లేష్, బోలవెంకట్రాములు, ఎండియాసిన్ పాల్గొన్నారు.

## ఇరువురికి బైండోవర్ ఎస్సై నరేందర్...



డిప్యూటీ తహశీల్దార్ ముందు బైండోవర్ చేస్తున్న దృశ్యం

**ఆత్మకూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన లంకాల ఆంజనేయులు, కురువ జయరాములను ఇరువురిని గురువారం రోజు ఆత్మకూర్ డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ ముందు బైండోవర్ చేసినట్లుగా ఆత్మకూరు ఎస్సై నరేందర్ విలేకరులకు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇరువురు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు అయినప్పటికి వ్యవసాయ పొలానికి సంబంధించిన గొడవ విషయంలో పలు మార్లు కేసులు నమోదు చేసిన తరచుగా గొడవలు పడుతున్నారని ఈ విషయంపై ఇరువురిని ఆత్మకూర్ డిప్యూటీ తహశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లుగా ఎస్సై తెలిపారు.

## గుర్తు తెలియని శవం లభ్యం కేసు నమోదు...




మేడేపల్లి గ్రామ శివారులో లభ్యమైన గుర్తుతెలియని శవం

**ఆత్మకూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని మేడేపల్లి గ్రామ శివారులో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువకు సమీపంలో గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని శవం లభ్యమయింది. మేడేపల్లి గ్రామస్తులు పశువుల మీదకు వెళ్లడంతో గుర్తు తెలియని శవం కనిపించగానే వెంటనే మేడేపల్లి గ్రామ కార్యదర్శి శిరీషకు సమాచారం అందించడంతో గ్రామ కార్యదర్శి ఆత్మకూరు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఏఎస్ఐ బీచ్ పుల్లయ్య సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని స్వాధీన పరచుకొని పోస్టుమార్టం ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు గ్రామ కార్యదర్శి శిరీష ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లుగా ఏఎస్ఐ బీచ్ పుల్లయ్య తెలిపారు.

## మండలంలో గ్రామాలకు బిటి రోడ్ల నిర్మాణం..

**తీరిన వివిధ గ్రామాల ప్రజల ఏళ్లనాటి కల**



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

**అడ్డాకుల, అక్టోబరు 17 ప్రభాతవార్త :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసింది. గత ప్రభుత్వం పట్టించుకోకపో వడంతో మండలంలోని వివిధ గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపి ఎన్నికల్లో వద్దేపల్లి ప్రజలు రోడ్డు కావాలని కోరగా సానుకూలంగా స్పందించి మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారంగా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో మండలంలోని కందూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్అండ్‌బి రోడ్డు నుండి చౌడ్డయపల్లి రహదారి కందూర్ నుండి వద్దేపల్లి కందూరు రహదారికి గాను 1.5కోట్లు మంజూరు చేయడం జరిగింది. గ్రామాలకు బిటిరోడ్ల సౌకర్యం కల్పించినందుకు వివిధగ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాటప్రకారంగా రోడ్లు మంజూరుచేసినందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాం క్షలు తెలియజేసిన కందూర్ కాంగ్రెస్ నాయకులు దేవేందర్‌రెడ్డి, దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు సన్మానం

**మక్తల్ టౌన్, అక్టోబరు 17 ప్రభాతవార్త :** పట్టణ మున్సిపాలిటీ ప్రాంతం గార్లపల్లి గ్రామంలో నూతనంగా వచ్చిన ఉపాధ్యాయురాలు నవనీతను పాఠశాలకు ఆహ్వానించి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గ్రామంలో ఉన్న యువకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. నిరుపేదలు ఉన్న ఈ పాఠశాలలో అందరికీ విద్య అందే విధంగా పాఠశాలకు మౌలిక సదుపాయాలు అన్ని ఉన్నాయని వాటికి తోడుగా ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచిగా పాటలు బోధించి వారిని ఉన్నత స్థాయిలో తీర్చే విధంగా విద్య నాణ్యత ఉండాలని కోరుకుంటూ మీకు మేం తోడుగా ఎల్లవేళలా సహకారం మా తరపున ఉంటుందని గ్రామ యువకులు అభిప్రాయడ్డారు. విద్య అనేది ఒక నూతన ఒరవడిని సృష్టించే విద్యార్థులను తలరాత మార్చే విధంగా ఉండాలని కొత్త పద్ధతులను పాఠాలు బోధించి విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఉంచే విధంగా ఉన్నత ఆలోచన విధానాన్ని సృజనాత్మకతను కల్పించే దూరంలో ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, గ్రామస్తులు అశోక్‌గౌడ్, అశోక్, శంకర్ పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి భావితరాల పౌరులు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఉట్కూర్, అక్టోబరు 17 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పగిడిమరి గ్రామ పంచాయతీలో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా బాలల రక్షణ విభాగం వారు నిర్వహించిన అవగాహన సదస్సులో భాగంగా, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ పిల్లలను లేబర్‌గా పెట్టుకున్న ఆరికి శిక్ష కాలపరిమితి, నష్టపరిమితి గురించి వివరించి అలాగే లేబర్ శాఖ కల్పించే సదుపాయాలు, అవకాశాల ను అందరు ఉపయోగించుకోవాలని కోరారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఎల్లవేళలా పని చేస్తుందని పిల్లలకు ఏ సమస్య ఉన్నా మా ముందుకు తీసుకు రావాలని, నేటి బాలలే రేపటి భావి భారతపౌరులు అని పిల్లలను ఎవరు పనిలో నియమించుకోకూడదని నియమించుకున్నట్లు తెలిస్తే వారు శిక్షకు అర్హులని తెలిపారు. అనాథలు అయిన బాలలను పోషించలేని పరిస్థితి ఉంటే వారిని స్వచ్ఛందంగా మాకు అప్పజెప్పితే అన్నిరకాలుగా అర్హత ఉన్న పిల్లలు లేని తల్లిదండ్రులకు చట్ట ప్రకారంగా దత్తత ఇస్తారు. అలాగే పిల్లలు లేని తల్లిదండ్రులకు దత్తత నియమాలను అనుసరించి చేస్తామని తెలిపారు.

## వచ్చేనెల 14 వరకు గాలికుంట నిరోధక టీకాలు

**ఉప్పునుంతల, అక్టోబరు 17 ప్రభాతవార్త :** వచ్చేనెల 14 వరకు మండలంలో పశువైద్యశాల ఉప్పునుంతల వారిచే గాలికుంట నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని వైద్యాధికారి ఎం. దీప్తి వివరించారు. రెండు టీంలుగా ఏర్పాటు చేసి టీం నంబర్ 1లో జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ కమల్, హబీబ్, టీం నంబర్ 2 లో బాలకోటి, మిరాజా మీద్‌ఖాన్, చెన్నయ్యలు సభ్యులుగా టీకాలు వేయనున్నట్లు టీం లీడర్ పశు వైద్యాధికారిణి డా.ఎం. దీప్తి తెలిపారు. నేడు శుక్రవారం జప్తి సదగోడు ఈనెల 19న మామిళ్లపల్లి, 21న లక్ష్మాపూర్, 22న దాసర్లపల్లి, 23న కంసాన్‌పల్లి, 24న ఉప్పరిపల్లి, 25న తిప్పాపూర్, 26న పెనిమిళ్ళ, 28న గువ్వలోనిపల్లి, 29న మర్రిపల్లి, నవంబర్ 1న అయ్యవారిపల్లి, 6న పిరట్వాన్‌పల్లి, 7న దేవదారికుంట తండా, 8న గట్టుకాడిపల్లి, 11న సూర్యతండాలో నిర్వహిస్తున్నట్లు వైద్య అధికారిణి డా. దీప్తి వివరించారు. ఈ శిబిరాలను మండల ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఆమె కోరారు.

## మహిళలను మహిళా శక్తిగా బలోపేతం చేస్తాం

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్**



ప్రజావాణి హాల్లో బ్యాకర్లు, మెప్మా అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**వనపర్తి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే మహిళా శక్తి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్లో బ్యాంకర్లు, మెప్మా అధికారులతో మహిళా శక్తి పథకం యూనిట్ల లక్ష్యం, బ్యాంక్ లింకేజీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమంలోని 13 రకాల యూనిట్ల గ్రౌండింగ్ 100 శాతం పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఇందిరా మహిలా శక్తి పథకం లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా గ్రూప్ యూనిట్లు అదేవిధంగా వ్యక్తిగత యూనిట్లు సంబంధిత బ్యాంకు వారి సహకారంతో మంజూరు చేయించి లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ పథకానికి శ్రీకారం చుట్టారని, బ్యాంకర్లు జాప్యం చేయకుండా విరివిగా రుణాలు అందించాలని సూచించారు. సమావేశంలో జిల్లా మిషేక్ కో ఆర్డినేటర్ బాలరాజు, వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, టీఎంసీలు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## గట్టుకాడిపల్లి పాఠశాలలో పారిశుధ్య పనులు



పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, అక్టోబరు 17 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల శివారు గ్రామమైన గట్టుకాడిపల్లి ప్రాథ మిక పాఠశాల ఆవరణలో గ్రామ పంచాయతీ సిబ్బందిచే పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి హరితవిప్లవం కింద నాటిన మొక్కలకు పాదులు తీసి నీరుపోశారు.

## అభివృద్ధి పనుల పరిశీలన...



రోడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని 1,21వవార్డులో టీయూఎఫ్ఐడీసీ నిధులద్వారా నిర్వహిస్తున్న రోడ్ల నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. పనులను త్వరితగతిన నాణ్యతగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలన్నారు. పనులను ఎప్పటికప్పుడు వార్డు కౌన్సిర్లు, అధికారులు పర్యవేక్షించాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మొహమ్మద్ షాహేద్, 1వ వార్డు కౌన్సిల్ సభ్యులు బాలు, 21వ వార్డు కౌన్సిలర్ సైదులు, మున్సిపాల్ అసిస్టెంట్ ఇంజనీర్ షబ్బీర్ అహ్మెద్, శివ, క్రాంతి, శేఖర్, సోహెల్ రవి తదితరులు ఉన్నారు.

# మహర్షి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డిఐజిఎల్ ఎస్.చౌహాన్



ఆరేపల్లి గ్రామంలో పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు వాల్మీకి సోదరులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 17 ప్రభాతవార్త :** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జోగులాంబ జోన్ 7 డిఐజి ఎల్ఎస్ చౌహాన్ అన్నారు. గురువారం డిఐజి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి బోయవానిగా జీవితం గడిపి సప్తఋషుల బోధనలను ద్వారా మహర్షి వాల్మీకి మారి అద్భుతమైన రామాయణం గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే దానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడు....**

**పలువురి నేతల వెల్లడి...**

**ఆత్మకూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త :** రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడుగా నిలిచారని ఆత్మకూరు మండలానికి చెందిన పలువురు నేతలు కొనియాడారు గురువారం రోజు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆత్మకూరు పట్టణంలో వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని వాల్మీకి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రదర్శన నిర్వహించి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని ఆరేపల్లి గ్రామంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆత్మకూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు కోటేశ్వర్ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపించడమే కాకుండా తోడబుట్టిన అన్నదమ్ముల బంధాల విలువను తెలిపే విధంగా రామాయణాన్ని సృష్టించి వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడుగా నిలిచాడని వాల్మీకి అడుగుజాడల్లో కొనసాగించేందుకు నేటి తరం యువకులు తమ వంతు ప్రయత్నాలను కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘంనాయకులు బాలకృష్ణ, సద్దల వెంకట రాములు, తిరుపతయ్య, ఆనంద్, రాజు, కొత్తబోయే శేఖర్ తదితరులతో పాటుగా పలువురు వాల్మీకి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

**వాల్మీకి మహర్షికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు**

**పెబ్బేరు అక్టోబర్ 17 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా హిందువుల పవిత్ర గ్రంథమైన రామాయణ మహాకావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలు పెబ్బేరు మండలం కేంద్ర సుభాష్ చౌరస్తాలో వాల్మీకి సంఘము ఆధ్వర్యంలో నిర్వహించి కార్యక్రమంలలో పాల్గొనగ మండల కాంగ్రెస్ శ్రేణులు ఆ మహనీయునికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ హిందువుల పవిత్ర గ్రంథాలు భగవత్ గీత, రామాయణ గ్రంథాలని అలాంటి గ్రంథాన్ని రచించిన మహోన్నత వ్యక్తి వాల్మీకి ఇలాంటి గ్రంథాల వల్ల మానవ మనుగడకు, జీవన సరళీకరణ వారదిగా వుంటాయని అన్నారు. రామాయణ మహాకావ్యం త్రేత యుగం, ద్వాపర యుగల్లో ఎంతో ప్రాచీనం పొందిన కండ కావ్యంలోని గట్టాలను అనుసరించి రచించారన్నారు. ఈకార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు విజయ్ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, డైరెక్టర్ రామన్ గౌడ్, తోమాలపల్లి రాములు, ఆశన్న నాయుడు, బలరాం నాయుడు, శంకర్ నాయుడు, కుమారస్వామి, రామ్ కోటి, గోవింద నాయుడు, మనీశ్వర్, పుట్టనాగరాజు, నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా వాల్మీకి జయంతి**

**మూసాపేట, అక్టోబరు 17 ప్రభాతవార్త :** మండలంలోని చక్రాపూర్ లో గురువారం ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ వాల్మీకి సంఘ సభ్యులు బాలయ్య, మాజీ సర్పంచ్ రఘురాములు, లక్ష్మినారాయణ, చిన్న బాలయ్య, అబ్బుల, శివరాములు, గుంపని కొండయ్య ,తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా జరిగిన వాల్మీకి జయంతి**

**మాగనూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. వాల్మీకి జయంతి సందర్భంగా శంకర్ మాట్లాడుతూ వాల్మీకి ఋషిగా మారడానికి ముందు దొంగగా ఉన్నాడని కొన్ని ఇతిహాసాలు కూడా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**వైభవంగా వాల్మీకి మహర్షికి జలాభిషేకం**

**చిన్నచింతకుంట, అక్టోబరు 17 ప్రభాతవార్త :** శ్రీ సీతారాముల జీవితాన్ని రామాయణ కావ్యంతో ప్రపంచ మానవాళికి అందించిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను గురువారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వాల్మీకి బోయ కులస్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. కృష్ణానది నుంచి తెచ్చిన పవిత్ర జలాలను గ్రామ సవమీపంలోకి రాగానే మంగళ వాయిద్యాలు, మహిళల మంగళహారతులతో ఘన స్వాగతం పలికి పవిత్ర జలాల శోభాయాత్ర పురవీధుల గుండా కొనసాగింది. అడుగడుగునా భజన, కీర్తనలు, మహిళల బొడ్డెమ్మలు, చిన్నారుల కోలాటాలతో ఎంతో ఆహ్లాదకరంగా శోభాయాత్ర జరిగింది. రాత్రికి అఖండ భజనలు నిర్వహించారు. అనంతరం అన్నదానాలు ఏర్పాటు చేశారు.

**తహసీల్దార్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు**



వాల్మీకి మహర్షి చిత్రపటానికి నివాళులర్పించిన తహసిల్దార్ నరేందర్

**ఇటిక్యాల, అక్టోబరు 17 ప్రభాతవార్త :** రామాయణ మహాకావ్యాన్ని గొప్పగా రచించి ప్రపంచానికి అందించిన వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తహసిల్దార్ నరెందర్ అన్నారు. గురువారం వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ నరెందర్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే



వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



జలాభిషేకానికి కృష్ణానది నీళ్లు తీసుకొస్తున్న మహిళలు

## ఐకమత్యంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి



ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి

**ఖిల్లా ఘనపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** గ్రామాలలోని అన్ని కులాల వారు ఐకమత్యంతో ఉండి అభివృద్ధి చేసుకోవాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మామిడి గ్రామంలో ముదిరాజు కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సబ్బండ వర్గాల వారు కులాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండి ఐకమత్యంతో గ్రామాలలో అన్ని రంగాలలో అభివృద్ధి పరుచుకోవాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వం మత్స్యకారులు ముదిరాజ్ వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని చెరువులను కుంటలను మరమ్మత్తు చేయడం ఉచితంగా చేప పిల్లల పంపిణీ మత్స్యకారులకు ఆధునిక పనిముట్లను అందించామన్నారు. గతంలో మామిడి మాడ ముదిరాజ్ సంఘ భవనమునకు నాలుగు లక్షల 50 వేల నిధులు కేటాయించామని రాబోయే రోజుల్లో ఈ భవనంలో యువతి యువకులకు ఆధునిక శిక్షణతో పాటు కంప్యూటర్ సౌకర్యాల కొరకు 10 లక్షల రూపాయల నిధులు అందజేయడానికి కృషి చేస్తామన్నారు. ముదిరాజ్ మహిళలు , యువకులు, పెద్దలు ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అంతకుముందు షాపూర్ గ్రామంలోని పండుగొల్ల సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి వాల్మీకులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, జడ్పిటిసి సామ్యానాయక్, మత్స్యకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనమోని కృష్ణయ్య, మండల మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రామ్ రామ్‌పల్లి సాయిలు, మామిడిమాడ గ్రామనికి చెందిన ముదిరాజ్ నాయకులు లక్ష్మయ్య, రాములు, మండల నాయకులు గొడుగు సత్యం, సల్కలాపూర్ వెంకటయ్య, రాళ్ల కృష్ణయ్య, రంగారెడ్డి రాజేందర్ రెడ్డి, మన్యం గౌడ్, గోవర్ధన్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



మత్స్యకారుల నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న గ్రామ సొసైటి అధ్యక్షుడు

## అమాయకులను జైలుకు పంపడం మంచి పద్ధతి కాదు

**జల్లాఘణపురం అక్టోబర్ 17 ప్రభాతవార్త :** పోలీస్ అధికారులు అమాయకులను కేసుల్లో ఇరికించి జైలు పాలు చేయడం సరైన పద్ధతి కాదని మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ పది రోజుల క్రితం మానాజి పేట గ్రామంలో మాజీ సర్పంచ్ సతీష్ ఆంజనేయులు ఇరువురి మధ్యన భూతాగాదాల విషయంలో సతీష్ పై బాలరాజు, ఆంజేనయులు ఇరువురు కలిసి దాడి చేసే తీవ్రంగా కొట్టారు. అప్పటినుండి ఇరువురు పోలీసులకు దొరకకుండా పరారీలో ఉన్నారు. సతీష్ కుమార్ అధికార పార్టీకి చెందిన నాయకుడు కావడంతో ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారుల ఒత్తిడి మేరకు దాడి కేసులో అమాయకుడైన ఆంజనేయులు కుమారుడు పృథ్వీరాజ్ పై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం మంచి పద్ధతి కాదని నీట్ లో ఉన్నత స్థాయి ర్యాంకు వచ్చి ఉన్నత చదువులు చదువుకోవాలనుకునూ అతనిపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అని దాడి చేసి వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపాలని విద్యార్థిపై కేసు నమోదు చేయడం మేము తప్పుపడుతున్నామని ఈ విషయమై జిల్లా ఎస్పీతో పాటు ఐజి ని కూడా కలుస్తామన్నారు, విద్యార్థి భవిష్యత్తు దృష్ట్యా మానవ హక్కుల సంఘానికి కూడా ఫిర్యాదు చేస్తామని కొందరి మెప్పుకోసం పోలీసు వారు అత్యుత్సాహంతో కేసు నమోదు చేశారని ఈ విషయమై స్థానిక ఎస్సై గౌడ్ ను అడిగితే సరియైన సమాధానం ఇవ్వలేదన్నారు. విద్యార్థికి న్యాం జరిగే వరకూ విద్యార్థులతో పాటు అన్ని వర్గాల వారిని కలుపుకుని పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాళ్ల కృష్ణయ్య, మన్నెం గౌడ్, ఆంజనేయులు గౌడ్, సామ్యానాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మూసాపేట, అక్టోబరు 17 ప్రభాతవార్త :** మండలంలోని స్ఫూర్తి తండాకి చెందిన సక్రునాయక్ జ్యోతి ఇద్దరు కుమారులు నేనావత్ సాయినాయక్ (14) నేనావత్ సాంకేత్‌నాయక్ (12) గల ఇద్దరు కుమారులు శనివారం పొలానికి వెళ్లే క్రమంలో దారి పక్కల ప్రమాదకరంగా ఉన్ననీటి గుంతలో పడి చనిపోయారు. తండావాసుల ద్వారా విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం స్ఫూర్తి తండాలో సక్రునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అలాగే గ్రామంలో ఇటీవలే ప్రమాదవశాత్తు చనిపోయిన పాండునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత నరేష్ నాయక్, మాజీ ఎంపిటిసి హనుమంతునాయక్, కిషన్‌నాయక్, మాజీ ఎంపిటిసి హనుమంతునాయక్, కిషన్‌నాయక్, ప్రకాష్‌రెడ్డి, చిన్నసాయన్న, నాగన్న, శివరాములు, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డుకు తాత్కాలిక మరమ్మతు



రోడ్డు మరమ్మతు పనులు చేపడుతున్న దృశ్యం

**మక్తల్, అక్టోబరు 17 ప్రభాతవార్త:** పట్టణం నుంచి కర్నికి వెళ్లే రోడ్డు పట్టణ సమీపంలోని తిరుమలయ్య చెరువు వద్ద గోతుల మయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు గురువారం మాజీ ఎంపిటికి కోళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో రోడ్డుకు తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టారు. ఈ రోడ్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని త్వరలోనే పనులు చేపడుతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మామిళ్ల కిష్టప్ప, షాలంబిన్ ఉమర్, శ్యామ్, చాపలి నర్సింలు, అశోక్ పాల్గొన్నారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**ఉప్పునుంతల, అక్టోబరు 17 ప్రభాతవార్త :** నేడు శుక్రవారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు చెక్కులను అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఉదయం 11గం.లకు పంపిణీ చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, మాజీజడ్పీటిసి అనంతప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డిలు తెలిపారు. మండల పరిధిలోని బిసి 32, ఈబిసి 2, ఎస్సీ 8, ఎస్టీ 4 లబ్దిదారులకు ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ చేతులమీదుగా కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు మంజూరు అయినట్లు వారు తెలిపారు. మొత్తం 46 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ చేతుల మీదుగా అందజేయనున్నట్లు వారు తెలిపారు. లబ్దిదారులందరు సకాలంలో అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకోవాలని వారు కోరారు.

## స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అనుగొండ విజయ్



అనుగొండ విజయ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్, అక్టోబరు 17 ప్రభాతవార్త :** తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పట్టణంలోని మీసేవ కేంద్రం నిర్వాహకుడు అనుగొండ విజయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర కమిటి సమక్షంలో తనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు అనుగొండ విజయ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మీ సేవ కేంద్రాల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఈ ప్రాంత బిడ్డ హయాంలోనే కల్వకుర్తి అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి భాగం..

ఏర్పాటు చేయాలని అనాటి సీఎం కేసీఆర్‌ను అడిగానని, ఒక్క విద్య సంస్థను కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. నీళ్లు, నిధులు నియామకాలే లక్ష్యంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో ఆ రంగం పూర్తిగా నిర్వీర్యమైందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు రోడ్ల అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి రూ.189 కోట్లను మంజూరైనట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఇటీవల కొన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు భూమి పూజ చేసిందని, త్వరలో కల్వకుర్తికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు కానుందని ఆయన పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి సరైన స్థలం లేకనే తొలి దశలో పనులు ప్రారంభించలేదని ఎమ్మెల్యే తెలిపారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, నాయకులు షాన్‌వాజ్‌ఖాన్, గోరటి శ్రీనివాసులు, ఏజాస్, లక్ష్మిరాంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, రేష్మ, సంతుయాదవ్, మోతిలాల్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు:ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి భాగం..

అన్నారు.గత కెసిఆర్ ప్రభుత్వం తరుగు పేరిట ఐదుకిలోలు రైతుల వద్ద దోచుకుందని విమర్శించారు.రైతులకు కొనుగోలుకేంద్రాలలో ఇబ్బందులు కలగకుండా చూడాలని,ఎక్కడైనా అధికారులు సిబ్బంది తప్పిదంతో రైతులు ఇబ్బందులు పడినా,బిల్లులచెల్లింపులో జాప్యంచేసినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం అప్పంపల్లిలో ఎన్నోఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే జిఎంఆర్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ సురేందర్‌రెడ్డి, సీఈఓ బషీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం

### జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు

**గద్వాల అక్టోబర్ 17 ప్రభాతవార్త:** దివ్యజ్ఞానంతో రామాయణ మహాకావ్యాన్ని గొప్పగా రచించి ప్రపంచానికి అందించిన వాల్మికి మహర్షి జీవిత చరిత్ర ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని టి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం రోజున ఆదికవి శ్రీ వాల్మికి మహర్షి జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి వేటగాని వృత్తితో జీవితం గడిపి సప్తరుషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకి గా మారి అద్భుతమైన రామాయణం గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి ని, వారి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు. మహా పురుషులవుతారు అనే దానికి వాల్మీకి మహర్షి వయసులో అయిన పట్టుదలతో పనిచేస్తే విజయం సాధించవచ్చు అని నిరూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డిఎస్పి నరేందర్ రావు, అడ్మినిస్ట్రేషన్ అధికారి సతీశ్, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రాజు, ఆర్ఐలు వెంకటేశ్, హరీఫ్, సూపరింటెండెంట్‌లు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలానికి కొత్తగా 30మంది ఉపాధ్యాయులు..

### మండల విద్యాధికారి అనిల్‌గౌడ్

**మక్తల్ టౌన్,అక్టోబరు 17 ప్రభాతవార్త :** డీఎస్సీ 2024లో ఎన్నికై నూతనంగా మక్తల్ మండలంలోని వివిధపాఠశాలలకు 30మంది ఉపాధ్యాయులు చేరారు.ఎస్‌జిటి 19, ఎస్ఎ సోషల్ 3, ఎల్‌పి తెలుగు2,ఎస్ఎ బయోసైన్స్ 2,ఎస్ఎ మ్యాథ్స్ 1,ఎస్ఎ ఇంగ్లీష్, ఎస్ఎ తెలుగు1, ఎస్ఎ ఉర్దూ 1 మొత్తం 30 మంది ఆయా విషయాలలో వివిధ పాఠశాలలో చేరారని ఒక ప్రకటనలో విద్యాధికారి అనిల్‌గౌడ్ తెలిపారు.మండలాన్ని ముందంజలో ఉంచాలని, మీ ప్రతిభకు పదును పెట్టి పిల్లలకు నూతన ఉత్తేజంతో బోధించాలని ఈసందర్భంగా నూతనఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో పిఆర్‌టియు మండలఅధ్యక్ష,ప్రధానకార్యదర్శులు జి.ఎల్లప్ప, జి.బాబు,రాష్ట్ర అసోసియేట్ రమేష్, గాయత్రి, విదుర్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, రామ్‌కిరణ్, మండల అధికార ప్రతినిధి డి. వెంకటేష్, ఉపాధ్యాయ మిత్రులు వరుణ్, మారుతి, అశోక్ పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి రంగంలో రాణించాలి...

**వెల్దండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**యువత స్వయం ఉపాధి రంగంలో రాణించాలని సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో రేడియం డిజైన్ వర్క్ షాపును గురువారం మట్ట వెంకటయ్యగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఎంచుకున్న రంగాల్లో శిక్షణ పొంది ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకొని అందులో రాణించాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు యాదగిరి, తిరుపతిరెడ్డి, ప్రభాకర్, రామస్వామి, శ్రీను, కిష్టాలు, విష్ణుగౌడ్, పెంటయ్య, మట్ట శివ, మల్లయ్య, చరణ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## రేషన్‌బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు..

### సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి నాగరాజు

**అడ్డాకుల,అక్టోబరు 17 ప్రభాతవార్త :** అడ్డాకుల మండలంలోని వివిధ గ్రామాలలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే బియ్యం అమ్మిన వారిపై, కొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు హెచ్చరించారు. గ్రామాలలో పది రూపాయలకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి మధ్య దళారులకు అమ్మడంతో వారు రైస్ మిల్లులకు రూ. 30 లకు అక్రమంగా మిని డిసిఎంలలో బియ్యాన్ని తరలిస్తున్నారని ఇటీవల దినపత్రిలో వార్త ప్రచురితమైనది. దీనికి స్పందించిన అధికారులు గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ గతవారం రోజుల నుండి దేవరకద్ర నియోజకవర్గంలోని భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల, కొత్తకోట, మదనాపురం, కౌకుంట్ల, దేవరకద్ర మండలాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయంపూట గ్రామాలలో రూ. 10లకు బియ్యం కొనుగోలు చేసే వారిపై నిఘా ఏర్పాటు చేశామని, అలాగే రేషన్ డీలర్లను సైతం అప్రమత్తం చేశామని చెప్పారు. ఉదయం, రాత్రి సమయాలలో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు జాతీయ రహదారిపై కందూరు, వెల్టూరు గ్రామాల సరిహద్దులలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. రేషన్‌బియ్యం అక్రమంగా సేకరించి మిని డిసిఎంలలో తరలించి వాటిని రైస్ మిల్లులకు అమ్ముతున్నారనే సమాచారం అందిందని, రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న మిని డిసిఎంలను సీజ్ చేయడంతో పాటు, బియ్యాన్ని కొనుగోలు చేసిన రైస్ మిల్లులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలో ఎవరైనా రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నట్లు గాని, సేకరించిన బియ్యాన్ని ఒక దగ్గర డంపు చేసినట్లుగాని, డంపు చేసిన బియ్యాన్ని మిని డిసిఎంలలో తరలిస్తున్నట్లుగాని సమాచారం అందితే ప్రజలు 7981570678 నంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## లక్కిడ్రా స్కీమ్ నిందితుల జ్యుడిషియల్ రిమాండ్

### ఏజెంట్ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు.. 716 మంది బాధితులు, 61 లక్షల అవినీతి

**చిన్నంబావి,అక్టోబరు 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో తిరుమలై ఎంటర్‌ప్రైజెస్ లక్కి డ్రా స్కీమ్ పేరుతో 2022 లో సంస్థ ఏర్పాటు చేసి 16 నెలలు 2024 జనవరి వరకు 3 వేల మంది సభ్యులతో ప్రతినెలా రూ. 1000 చొప్పున 16 నెలల కాల పరిమితితో స్కీం ఏర్పాటు చేయడం జరిగింది. 16 మంది ఏజెంట్ల ద్వారా సభ్యులకు సభ్యత్వం కొనసాగిస్తూ ప్రతి నెల వెయ్యి చొప్పున 16 నెలల్లో 16 వేలు కట్టించి నెలలో లక్కి డిప్పులు నిర్వహించి ప్రైజ్‌లు ఇచ్చేవారు. గత జనవరిలో స్కీం కాలపరిమితి పూర్తి కావడంతో సభ్యులుగా కొనసాగుతున్న అందరికి కన్సాలిడేషన్ బహుమతులను 16 వేల విలువ గల ప్రైజ్‌లు ఇస్తామంటూ నమ్మబలికి మోసం చేసిన సంఘటనలో మండల పరిధిలోని పలు గ్రామాలలో ఏజెండ్లుగా వ్యవహరించిన వారి ఫిర్యాదు మేరకు చిన్నంబావి మండల ఎస్సై పబ్బతి రమేష్ పలు సెక్షన్ల కింద 420, 406, ఆర్/డబ్ల్యు 120 7/ లాటరీస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. నిందితులుగా ఉన్న ఐదుగురిని బుధవారం అదుపులోకి తీసుకుని విచారించారు.అనంతరం వారిని రిమాండ్‌కు తరలించారు. తిరుమల ఎంటర్ ప్రైజెస్ స్కీంలో ఐదుగురు నిర్వాహకులపై చిన్నంబావి మండలం వెల్టూరు గ్రామానికి చెందిన తిరుమలేష్, చిన్నంబావి గ్రామ మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్‌కుమార్, అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బడికల లక్ష్మణ్, కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామానికి చెందిన కాటం నిరంజన్, కుడికిళ్ల గ్రామానికి చెందిన ఎండి ఖాదర్‌లను చిన్నంబావి మండల ఎస్సై పబ్బతి రమేష్ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారిని 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీలో ఉంచనున్నట్లు ఎస్సై తెలిపారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టలో మంత్రి జూపల్లి

**కొల్లాపూర్,అక్టోబరు 17 ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధిలోని మండలం కొండూరు గ్రామంలో రామాయణ రచయిత వాల్మీకి మహర్షి జయంతి వేడుకల సందర్భంగా గ్రామంలో మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ ఆహ్వానం మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుని గ్రామస్తులు శాలువాతో సన్మానించారు.



విగ్రహ ప్రతిష్టలో మంత్రి జూపల్లి

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**దేవరకద్ర,అక్టోబరు17 ప్రభాతవార్త:** దేవరకద్రలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం వాల్మీకి జయంతి వేడుకలను దేవరకద్రలో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులు, వాల్మీకి సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాన్‌గల్ ఖిల్లా చైర్మన్లకు అడ్డ..!

మొన్న డిసిసిబి ఛైర్మన్, నేడు గ్రంథాలయం ఛైర్మన్...

ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆశీస్సులతో పదవులు పొందుతున్న నేతలు...

వనపర్తి గ్రంథాలయం ఛైర్మన్ గా ప్రమాణం స్వీకారం చేసిన గోవర్ధన్ సాగర్...

ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే లు మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి...

**వనపర్తి, అక్టోబర్17 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి గ్రంథాలయం ఛైర్మన్‌గా గోవర్ధన్ సాగర్ ప్రమాణం స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గ్రంథాలయం ఛైర్మన్ ఎన్నికలో పెద్దన్న పాత్ర పోషించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న అని అన్నారు. గత 30 సంవత్సరాలలో నుండి స్థానికంగా ఉన్న నూతన గ్రంథాలయ ఛైర్మన్‌కి అవకాశం ఇవ్వాలి అని చెప్పడంతో ఆయన పెద్ద మనసు చేసుకొని ఎన్నిక కోసం సహకరించారు. గతంలో గ్రంథాలయం ఛైర్మన్ పదవిని ఒక మైనార్టీ నాయకునికి హామీ ఇవ్వడం జరిగినప్పటికి కూడా గోవర్ధన్ సాగర్‌కు అవకాశం కల్పించడం చాలా సంతోషకరమన్నారు. వనపర్తిలో ఉన్నటువంటి గ్రంథాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి కోసం తోడ్పాడతాను అని హామీ ఇచ్చారు. వనపర్తి జిల్లాలో ఉన్నటువంటి ప్రతి మండలంలో మూతపడ్డ గ్రంథాలయాన్ని తిరిగి కొత్త వైభవం తీసుకురావాలి అని దానికి కావలసిన నిధుల ఏర్పాటు కోసం ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక మంత్రిగా స్వయ శక్తిలా కృషి చేస్తాం అని మాట్లాడారు. గ్రంథాలయంలోని ప్రతి పిల్లవానికి ఒక డిక్షనరితో పాటు అన్ని రకాల పత్రికలు అందుబాటులో ఉంచాలని అన్నారు.



గ్రంథాలయం ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్న గోవర్ధన్ సాగర్

**ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ...**

వనపర్తిలో ఉన్నటువంటి గ్రంథాలయాన్ని అభివృద్ధి కోరకు కోటి రూపాయలు స్టఫాడ్ ఫండ్స్ ను కేటాయించాం, రెండు రోజులలో ప్రొసీడింగ్ కాపీని గ్రంథాలయ ఛైర్మన్ కు అందజేస్తాం అని అన్నారు. గ్రంథాలయంలో ఉన్నటువంటి సమస్యలపై ప్రత్యే దృష్టి పెట్టి గ్రంథాలయాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా చూస్తాం అని హామీ ఇచ్చారు.

**గ్రంథాలయం ఛైర్మన్ గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ....**

గ్రంథాలయ ఛైర్మన్ ఇచ్చినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి కి,రాష్ట్ర మంత్రికి, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలుసుతున్నానని నన్ను గ్రంథాలయం ఛైర్మన్ గా చేసునటువంటి కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా కృతజ్ఞునిగా పనిచేస్తాను, వనపర్తి గ్రంథాలయంలోని కొత్తగా ఛైర్మన్ అయిన తర్వాత కొన్ని సమస్యలు నా దృష్టికి వచ్చాయి వాటిని అన్నిటిని కాంగ్రెస్ పెద్దల సకారంతో అమలు అయ్యే విధంగా సహా శక్తుల పెట్టి కృషి చేస్తానని,ఇప్పుడు ఉన్నటువంటి గ్రంథాలయం బిల్డింగ్ పై మొదటి అంతస్తు నిర్మాణానికి బడ్జెట్ రావడం జరిగింది. దానిని తొందరలోనే టెండర్లు పిలిపించి, నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చూస్తానని అన్నారు.

**పాన్‌గల్ జల్లాకు ప్రత్యేక గుర్తింపు**

పాన్‌గల్ జల్లాకి ప్రత్యేక గుర్తింపు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ, గతంలో ఎన్నడు లేని విధంగా ఛైర్మన్ గిర్లను అప్పగిస్తున్నారు, మొన్న డిసిసిబి ఛైర్మన్‌గా మామిళ్ళ పల్లి విష్ణువర్ధన్ రెడ్డి, నేడు గోవర్ధన్ సాగర్ కు గ్రంథాలయం ఛైర్మన్‌గా పదవులను కట్టబెట్టారు, కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధి పతంలో నడిపించడానికి ఇలాంటి పదవులు అలంకరణతో కొత్త వైవంతో తీసుకువచ్చి అభివృద్ధికి సహకారం అందిస్తారు. అని మండలంలో ఉన్నటువంటి గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీబీ ఛైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్, శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాకనాటి కృష్ణ, పట్టణ అధ్యక్షుడు,చీర్ల చందర్,నియోజకవర్గ సమన్వయకర్త,లకాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



ప్రమాణ స్వీకారంతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి

## నీటిని పొదుపుగా వాడుకుంటేనే భవిష్యత్తు..

**బిజినేపల్లి,అక్టోబరు 17 ప్రభాతవార్త :** జలమే జీవనాధారమని నీరు లేనిదే సమస్త జీవకోటి మనుగడ లేదని నీటిని పొదుపుగా వాడుకుంటేనే భవిష్యత్తు అని మిషన్ భగీరథ ఏఈ మేకల మద్దిలేటి సూచించారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామ మంచినీటి సహాయకులకు వృత్తి సామర్థ్యం పెంపుకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమం గురువారం రెండోరోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏఈ మేకల మద్దిలేటి మాట్లాడుతూ ఆర్ఓ వాటర్ కన్నా మిషన్ భగీరథ నీరు మిన్న అని గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి శుద్ధి నీటిని అందజేస్తున్న ప్రజలలో కొన్ని అపోహలు ఉన్నాయని వాటిని తొలగించడానికి గ్రామ నీటి సహాయకులు కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. నది ద్వారా వచ్చే నీరు దానిని ఎన్ని దశలలో శుద్ధి చేస్తారనే విషయాన్ని వివరిస్తూ పూర్తిస్థాయిలో పరీక్షించిన తర్వాతనే పంపిణీ చేస్తారని పైపుల ద్వారా ట్యాంకులలో నీరు కలుషితం కాదని అన్నారు. ట్యాంకులలో నీటిని క్లోరినేషన్ చేస్తారని గుర్తు చేశారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే నీటిలో అన్ని రకాల లవణాలు ఉంటాయని ఈ నీటిని త్రాగడం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటికి సురక్షితమైన, స్వచ్ఛమైన త్రాగునీరు ప్రభుత్వం అందిస్తుంటే వాటిని అవసరానికి మించి వాడుతూ నీటిని వృధా చేస్తున్నారని వాపోయారు. ఎంపిడిఓ కథలప్ప మాట్లాడుతూ ప్రజలు నీరు వృధా చేయకుండా సక్రమంగా వినియోగించుకునే విధంగా చూడడం, నీటి దుర్వినియోగాన్ని అరికట్టాలన్నారు. శుద్ధి చేసిన జలాన్ని అందరికీ అందేలా చూస్తూ నీటి సంరక్షణ కోసం కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎంపిఓ నరసింహులు మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు అందిస్తున్న తాగునీటి పట్ల అశ్రద్ధ వహించరాదని, పైప్‌లైన్‌లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి లీకేజీ ఉన్నచోట వెంటనే మరమ్మతులు చేసి మంచినీటిని సరఫరా అందించేటట్లు చూడాలన్నారు. మైక్రో బయాలజిస్టు రమేష్ మాస్టర్ ట్రైనర్‌గా మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే తాగునీరు ఎంతో ఆరోగ్య దాయకమని మిషన్ భగీరథ నీరు తాగడం వలన మనందరం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న సాంకేతిక సలహాలను పాటించి గ్రామాలలో మంచినీటి సమస్య రాకుండా స్వచ్ఛమైన నీరందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయా గ్రామాల మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ నీటి నాణ్యతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

## పెండింగ్‌లో ఆర్టిఎఫ్, ఎంటిఎఫ్ ఫీజులు వెంటనే విడుదల చేయాలి

### ధర్నా,రాస్తా చేసిన విద్యాసంస్థల యాజమానులు.. ఎస్వీఎం విద్యా సంస్థల ఛైర్మన్ నారాయణ గౌడ్ డిమాండు

**గద్వాల,అక్టోబర్17 ప్రభాతవార్త:**జోగులాంబ గద్వాలజిల్లాలోని ప్రైవేటు,ప్రభుత్వకళాశాలలో చదివే ఇంటర్,డిగ్రీ, పీజీ చదువుతున్న ఎస్సీ, బీసీ,మైనార్టీ నిరుపేద విద్యార్థుల ఆర్టిఎఫ్, ఎంటిఎఫ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కృష్ణవేణి చౌక్‌లో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ,పీజీ కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మానవహారం ధర్నా, ర్యాలీ నిర్వహించారు. ప్రైవేట్, ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి ఫీజులు మంజూరు కాకపోవడంతో ఆర్థిక సమస్యల వల్ల కళాశాలలు నడపలేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో పాటు అద్దె భవనాల కిరాయిలు చెల్లించలేక అధ్యాపకుల జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందని వవారు ఆవేదన వ్యక్తం చేశారు. నెల, నెల కరెంటు నల్ల బిల్లులు కట్టలేకపోవడం బ్యాంకు లోన్లు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అకౌంట్స్ ఎన్‌పిఏ, బ్యాంకు, లింకులు బ్లాక్ లిస్టులో ఉన్నాయని తెలిపారు. అలాగే మున్సిపల్ ట్యాక్సీలు, గ్రామపంచాయితీ టాక్సీలు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేని ఫేస్టోలో పేర్కొన్న విధంగా విద్యార్థులకు ఆర్టిఎఫ్, ఎంటిఎఫ్, బకాయిల ఫీజులతో పాటు కొత్త ప్రభుత్వము ఏర్పడిన తర్వాత విద్యార్థులకు రెగ్యులర్‌గా ఫీజు చెల్లించే విధానం తెస్తామని చెప్పి పది నెలలైనా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తీపి డిఎంఎ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల ప్రకారం తేది 14 నుండి నేటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులు నిరవధిక సమ్మె కొనసాగుతున్నదని తెలిపారు. ఆయా విద్యాసంస్థలు పనిచేస్తున్న ఆయా విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు 1,50,000 మంది ఉద్యోగుల భవిష్యత్తు లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి ఈ విషయంపై స్పందించి పెండింగులో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలో ఎస్‌విఎం నారాయణ గౌడ్, సుధాకర్, భాస్కర్ రెడ్డి, రమేశ్, ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు, యజమానులు

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**అమరచింత అక్టోబర్ 17 ప్రభాతవార్త :**తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో మండలవిద్యాధికారి భాస్కర్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు.పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నభోజనపథకం అందిస్తున్న ప్రభుత్వంబిల్లులు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని వెంటనే ప్రభుత్వం ప్రతి నెల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక ఏళ్లగా పాఠశాలలో మధ్యాహ్న భోజన వర్కర్లుగా పని చేస్తున్న ప్రభుత్వం గుర్తించడం లేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వర్కర్స్‌కు ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు జీతాలు పెంచాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మోనూ ప్రకారం బిల్లులు గుడ్ల బిల్లులు పెంచాలని అలాగే పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే ఇవ్వాలని ఆయన అధికారులను కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే తెలంగాణ ప్రగతిశీల వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందమ్మ, సంధ్య ,రాజమ్మ, కృష్ణమ్మ, రంగన్న, లక్ష్మీ, వెంకటమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చాపలోనే చట్టసభలు..కుర్చీలు లేక నేలపైనే మీటింగ్..!

### చిన్నంబావి నూతన మండల పరిషత్ దుస్థితి

**చిన్నంబావి,అక్టోబరు 17 ప్రభాతవార్త :** తెలంగాణ స్వరాష్ట్రంలో పాలన సౌలభ్యం కోసం నూతన జిల్లాలు మండలాల ఏర్పాటు జరిగి 8 ఏళ్ల పూర్తి కావస్తున్న నూతనంగా ఏర్పడిన వనపర్తి జిల్లా నూతన మండలమైన చిన్నంబావి మండలంలో అద్దె భవనాలలో ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఒక దశాబ్దాం పూర్తి చేసుకోవడంతో స్వరాష్ట్రంలో కనీస ప్రభుత్వ కార్యాలయాలు సైతం నిర్మించుకునే దుస్థితి గత పాలనలో లేకపాయె? పైగా అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు నడిపిస్తూ అరకొర సామాగ్రితో కుర్చీలు, టేబుల్స్ లేక కనీస మీటింగ్ సౌకర్యాలు లేక పలు ఇబ్బందుల్లో నూతన మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు నెట్టుకొస్తున్నారు. చిన్నంబావి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం మొన్నటివరకు అద్దె భవనంలో కొనసాగింది. మండల ఎంపిపిగా ఉన్న మాజీ ఎంపిపి సోమేశ్వరమ్మ సొంత ఇంటిలోనే మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేసి ఫర్నీచర్ సైతం సొంతంగా వితరణ చేయడం జరిగింది. ఇటీవల ప్రైవేట్ భవనాలకు అద్దె చెల్లించలేక జిల్లా అధికారుల సూచన మేరకు మండల కేంద్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మండల వనరుల కేంద్రం ఎమ్మార్సీ భవనం ఉపయోగంలోకి రాకపోవడంతో మండల పరిషత్ కార్యాలయాన్ని ఎమ్మార్సీ భవనంలోకి తరలించడం జరిగింది. దీంతో గతంలో వితరణ చేసిన ఫర్నీచర్‌ను మాజీ ఎంపిపి సోమేశ్వరమ్మ తిరిగి వెనక్కి తీసుకోవడంతో సమస్య మొదటికి వచ్చింది. నూతన భవనంలో కనీస కుర్చీలు, టేబుళ్ల లేక నేలపైన చాపలు వేసుకుని పలు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. నెల రోజులుగా ఉన్నతాధికారులకు నివేదించిన ఫర్నీచర్ రాకపోవడంతో అధికారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా కలెక్టర్ లేదా పంచాయతీ అధికారులు, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి మండల పరిషత్ కార్యాలయానికి ఫర్నీచర్ ఏర్పాటు చేసి కార్యాలయ ఇబ్బందులను తొలగించాలని అధికారులు, మండల ప్రజలు భావిస్తున్నారు.



నేలపైన కూర్చుని సమీక్షిస్తున్న అధికారులు

## వాల్మీకి జయంతి వేడుకలు

**మక్తల్‌టౌన్,అక్టోబరు 17 ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రంలో శ్రీ పడమటి ఆంజనేయస్వామి వారి దేవాలయంలో గురువారం శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వాల్మీకి మహర్షికి మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూలమాలలు సమర్పించారు. వాల్మీకి మహర్షి చేసిన సేవలు మన దేశానికి ఎనలేనివని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మక్తల్ మిని ట్యాంక్ బండ్ చెరువు కట్టపై వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు. అక్కడినుండి ఎమ్మెల్యే దంపతులు నేరుగా నల్లజానమ్మ గుడి దగ్గరికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన కరెంటు ఏడీగా సుగుర్ గ్రామా నివాసి చంద్రమౌళి

**పెబ్బేరు అక్టోబర్ 17 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం సూగురు గ్రామానికి చెందిన కుమ్మరి చంద్రమౌళి కరెంట్ ఏ ఈ నుండి ఎడిగా పదోన్నతి పొంది హైదరాబాద్ పెద్ద అంబర్పేట్ నుండి మన వనపర్తి జిల్లా కు ఎ బి (మీటర్స్ అండ్ ప్రొటెక్షన్) గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సూగురు గ్రామం తరుపున వారిని శాలువాతో సన్మానించి సత్కరించడం జరిగింది. అలాగే వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో పరుశరామ్,విజయ్, సహదేవ, దశరథ్,పులి, రఘు, మహేష్, ఎల్లాస్వామి, సుగుర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డీజీపీని కలిసిన యెన్నం ఆసుపత్రి ఛైర్మన్

**వెల్దండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**మండల కేంద్రంలోని యెన్నం ఆసుపత్రి ఛైర్మన్ యెన్నం హరికాంత్‌రెడ్డి గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో డీజీపీ జితేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. యెన్నం హరికాంత్‌రెడ్డి మాట్లాడుతూ వెల్దండలోని యెన్నం ఆసుపత్రిలో పోలీస్ శాఖ వారికి ఆరోగ్య భద్రత కార్డు ఏర్పాటు విషయం గురించి చర్చించినట్లు తెలిపారు. మారుమూల గ్రామాల ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న యెన్నం హరికాంత్‌రెడ్డితో పాటు వైద్యురాలు యెన్నం మానసరెడ్డిని డీజీపీ అభినందించారు.

## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేకు క్షీరాభిషేకం...

**వెల్దండ,అక్టోబర్ 17 ప్రభాతవార్త:**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటా లకు తిమ్మినోనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వ ర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచం ద్రారెడ్డి మాట్లాడుతూ తిమ్మినోనిపల్లికి బీటీ రోడ్డు మంజూరు చేసినందుకు గ్రామ ప్రజల తరుపున సీఎం, ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు ప్రశాంత్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలలో తాగునీటి సరఫరా బాధ్యతగా చేయాలి : ఏఈ

**తెల్కపల్లి,అక్టోబరు17 ప్రభాతవార్త:** గ్రామాలలో మిషన్ భగీరథ తాగునీటిసరఫరా బాధ్యతగాచేయాలని మిషన్‌భగీరథ ఏఈ శివ రాజ్ అన్నారు.గురువారం మండలపరిధిలోని దాసుపల్లి గ్రామం లోని రైతు వేదికలో మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సహాయకు ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమూనికి ముఖ్య విధి గా పాల్గొని వారు మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి కలుషి తాన్ని తొలగించేందుకు గ్రామ సహాయకులు తగిన నైపుణ్యాన్ని కలిగిఉండాలని సూచించారు. పైపుల లీకేజీ మంచి నీటి సరఫరా చేస్తున్న సమయంలో పైపులు పగిలినప్పుడు తీసు కోవలసిన చ ర్యలపై మంచినీటి గ్రామ సహాయకులకు నైపుణ్యాల ను వివరిం చారు. అదేవిధంగా ట్యాంకులను శుభ్రపరిచే విధానం, క్లోరినేషన్ చేసేపద్ధతులను వివరించారు. ఎక్కడ త్రాగునీటి కొరత లేకుండా చూడాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, వివిధ గ్రామాల మంచినీటి గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

**కల్వకుర్తి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గ, పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మంజూరు చేయించడం అభినందనీయమని మాజీ జెడ్పీవైస్ ఛైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ అన్నారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, నాయకులు మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, షాన్‌వాజ్‌ఖాన్, శ్రీకాంత్‌రెడ్డి, బాలు, ఏజాస్, శ్రీను, పాండురెడ్డి, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.